# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్

15-5-2025

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:15

సంచిక: 42

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## బెయిల్ వచ్చినా బయటకు రాలేని పరిస్థితి...

### వంశీకి విడుదల ఎప్పుడు.?

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతోపాటు వంశీపై పాత కేసులు

వంశీకి హైకోర్టు, సెషన్స్ కోర్టుల్లో బెయిల్ లభించింది.

ప్రభుత్వాస్పత్రిలో మూడు గంటల పాటు వైద్య పరీక్షలు

ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న వంశీ..



**క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో :** వల్లభనేని వంశీ మూడు నెలల చూస్తున్న ఎదురుచూపులకు తెర పడింది. వంశీపై మొదట నమోదైన కేసులో బెయిల్ మంజూరైంది. కానీ మరో కేసులో ఆయనకు ఇంకా రిమాండ్ ఉంది. కనుక బెయిల్ వచ్చినా వంశీ బయటకు రాలేని పరిస్థితి. మరి వంశీకి విడుదల ఎప్పుడు.? సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఎట్టకేలకు బెయిల్ వచ్చింది. ఈ కేసులో ఫిబ్రవరి 13న వంశీని అరెస్ట్ చేశారు విజయవాడ పటమట పోలీసులు. అప్పటి నుంచి ఆయన జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో రెండుసార్లు బెయిల్ పిటషన్లను వేసినా కోర్టు కొట్టేసింది.

2లో

## బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట..!



కేటీఆర్, హరీష్‌రావు వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరు

బీఆర్ఎస్‌లో కేటీఆర్ ప్రాధాన్యత..

### కేటీఆర్ వర్సెస్ హరీష్ - కవిత వేరు కుంపటి..!

బలం పెరుగుతున్న కొద్దీ హరీష్‌రావు పార్టీ మార్పు వార్తలు ఊపందుకున్నారు.

కేటీఆర్, హరీష్‌రావు మధ్య పంచాయతీ మరోసారి తెరపైకి వచ్చింది.

కవిత సొంత పార్టీపైనే విమర్శలు

ఎమ్మెల్సీ కవిత ఇటీవల ఆమె చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు గులాబి పార్టీకి ముళ్లలా గుచ్చుకుంటున్నాయి.







బీఆర్ఎస్ మూడక్షరాల ఈ పార్టీలో ఇప్పుడు మూడు ముక్కలాట జరుగుతోంది. పార్టీలో ఆధిపత్యం కోసం మూడు వర్గాలు మధ్య కొట్లాడ జరుగుతోంది. అలాంటిది ఏమీ లేదని పార్టీ కీలక నేతలు కొట్టిపారేస్తున్నా మనసులో ఏదో ఉందనే వారి మాటలను బట్టే అర్థమవుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఇటీవల ఆమె చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలు గులాబి పార్టీకి ముళ్లలా గుచ్చుకుంటున్నాయి.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

పదేళ్లలో సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదన్న ఆమె ఆరోపణ పరోక్షంగా బీఆర్ఎస్‌పైనే అన్నది వాస్తవం. కొందమంది తనను కావాలనే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆవేదన చెందుతున్నారు కవిత. కంటతడి పెట్టుకున్నారు. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లొచ్చిన తర్వాత బీఆర్ఎస్‌లో సొంత వాళ్లే తమను దూరం పెడుతున్నారన్న బాధ ఆమెలో ఉంది. అందుకే సామాజిక తెలంగాణ అజెండా ఎత్తుకున్నారు కవిత.

- మిగతా 2వ పేజీలో



## నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు

పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్

సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం

హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

2లో

## పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి

జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?

మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర?పు చర్య

నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??

బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు

మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?

200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



2లో



## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి

పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని

2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు

2లో

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు.

## కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం


వెల్లడించిన సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం

సుమారు 21 రోజుల పాటు సాగిన కర్రెగుట్ట ఆపరేషన్

కీలక ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతి

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు

3లో




## 6000 మంది ఉద్యోగులు తొలగింపు

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం

3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు

2లో

## ఈ సంవత్సరం కుంభవృష్టి!!

జోరందుకున్న నైరుతీ రుతుపవనాలు!

మే 27న కేరళను తాకే అవకాశం

మే 31లోగా రాష్ట్రంలో విస్తరించే అవకాశం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** నైరుతీ రుతుపవనాలు మే 13న దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. ఇంత త్వరగా రావడం గత ఏడు సంవత్సరాల్లో ఇదే తొలిసారి.



2లో

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

**కాళేశ్వరం, (క్రైమ్ మిర్రర్):** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక %=ఆజ% బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# ఈ సంవత్సరం కుంభవృష్టి!!

ఈ కారణంగా.. ఆల్రెడీ అండమాన్ సముద్రం దగ్గర మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ గాలులు ఇప్పుడు కేరళవైపు తమ ప్రయాణం సాగిస్తాయి. ఇవి మే 27 నాటికి కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా. ఐతే.. ఇప్పటికే కేరళతోపాటూ.. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతీ ఆగమన సమయంలో ఇలా వర్షాలు కురుస్తుండటం కలిసొచ్చే అంశం.వాతావరణంలో వచ్చిన మార్పులు.. ఈ సంవత్సరం అతి భారీ, కుండపోత వర్షాలు కురిపించేందుకు అనుకూలంగా ఉన్నాయి. పైగా నాలుగు రోజులు ముందే వస్తున్నాయి కాబట్టి.. ఈ సంవత్సరం సాధారణంగా కంటే కొంత ఎక్కువగా.. 104 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది అని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మామూలుగా జూన్ 1న కేరళను తాకే నైరుతీ రుతుపవనాలు.. ఈసారి 27నే తాకేలా ఉండటం వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లోకి కూడా త్వరగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.అంచనాలకు తగినట్లే మే 27న కేరళను తాకితే.. 28, 29 తేదీల్లో కర్ణాటకలో విస్తరించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత 30, 31 తేదీల్లో తమిళనాడు, ఏపీలోని రాయలసీమలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. క్రమంగా అవి ఏపీ, తెలంగాణ అంతటా విస్తరించగలవు. ఐతే.. ఇక్కడే ఒక సమస్య ఉంది. ప్రతీ సంవత్సరం నైరుతీ గాలులు ఏపీ, తెలంగాణకు త్వరగా రావట్లేదు. మన రాష్ట్రాలకు వచ్చేసరికి నెమ్మది అయిపోతున్నాయి. ఇందుకు కారణం.. బంగాళాఖాతం నుంచి వ్యతిరేక దిశలో వచ్చే గాలులే. అందువల్ల జూన్ 2వ వారంలో ఏపీ, తెలంగాణలోకి నైరుతీ రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉంటాయనుకోవచ్చు.మామూలుగా మనం వర్షాల కోసం నైరుతీ గాలులపై ఆధారపడతాం. ఈసారి ఆ అవసరం ఎక్కువగా రావట్లేదు. నైరుతీ రాకముందే.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రెండు రాష్ట్రాల్లో తరచూ కురుస్తూనే ఉన్నాయి. పగలంతా వేడి ఉంటూ, రాత్రిళ్లు వానలు పడుతున్నాయి. మరో అదృష్టమేంటంటే.. బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఉన్నాయి. వాటికి తోడు.. ఆగ్నేయ ఆసియా మొత్తం మేఘాలు ఉన్నాయి. అలాగే.. భూమధ్య రేఖ దగ్గర కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ అతి భారీ వర్షాలు కురిపించే అవకాశాలు ఉన్నాయి.అంటార్కిటికా నుంచి వస్తున్న సుడి గాలులు.. ఓ వారంలో.. భూ మధ్య రేఖను తాకే అవకాశాలు ఉన్నాయి. ఈ గాలులు కూడా తోడైతే.. ఇక కుండపోత వర్షాలకు అనుకూల వాతావరణం తయారైనట్లే. అందువల్ల ఈసారి వర్షాకాలంతో జాగ్రత్తగా ఉండాలి.

# బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో సొంత పార్టీపైనే ఆమె విమర్శలు చేయడం నియోజకవర్గంలో మీటింగ్‌లకు బీఆర్ఎస్ నేతలను పిలవకపోవడంతో ఆమె వేరు కుంపటి పెడుతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారానికి ఎప్పటి కప్పుడు తన విమర్శలతో ఆజ్యం పోస్తూనే ఉన్నారు కవిత. ఇక బీఆర్ఎస్‌లో కేసీఆర్ తర్వాత కీలక నేతలు కేటీఆర్, హరీష్‌రావు వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరు ఉందని ఎప్పటి నుంచో నడుస్తున్న వార్త. కానీ ఎప్పటికప్పుడు అదేమీ లేదంటూ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ వచ్చారు కేటీఆర్, హరీష్‌రావు. ఇప్పుడు మరోసారి కేటీఆర్, హరీష్‌రావు మధ్య పంచాయతీ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ పంచాయతీ ఎంతవరకు వెళ్లిందంటే హరీష్‌రావు మీడియా ముందుకొచ్చి కేటీఆర్‌ను పార్టీ అధ్యక్షుడిగా చేసినా తాను పార్టీ మారనను అని క్లారిటీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్‌లో కేటీఆర్ కంటే హరీష్‌రావే సీనియర్ నాయకుడు. ఉద్యమం సమయంలో పార్టీలో కీలక పాత్ర పోషించారు. కేసీఆర్‌గా అండదండగా ఉన్నారు.




కేటీఆర్.. బీఆర్ఎస్‌లోకి వచ్చాక హరీష్‌రావుతో ఈక్వల్‌గా ఎదిగారు. కేసీఆర్ కుమారుడు కావడంతో ఆయనకు హరీష్‌రావు కంటే కొంచెం ఎక్కువ ప్రాధాన్యతే లభిస్తూ వచ్చింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ కేటీఆర్ అన్నీ తానై చూసుకునేవారు. అలా అనే కంటే... ఒక షాడో సీఎంగా వ్యవహరించారంటే ఇంకా కరెక్ట్‌గా ఉంటుంది. బీఆర్ఎస్‌లో కేటీఆర్ ప్రాధాన్యత, బలం పెరుగుతున్న కొద్దీ హరీష్‌రావు పార్టీ మార్పు వార్తలు ఊపందుకున్నారు. హరీష్‌రావు వర్గం కేసీఆర్ పార్టీని వీడి మరో పార్టీలో చేరుతారన్న ప్రచారం ఇప్పటికి చాలా సార్లు జరిగింది. అయితే ఆ పరిస్థితి రాకుండా కేసీఆర్ చాలా జాగ్రత్తగా కాపాడుకుంటూ వచ్చారు. ఈ మధ్యన కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పగ్గాలు అప్పగిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో మరోసారి హరీష్‌రావు ప్రస్తావన వచ్చింది. కేటీఆర్‌కు బీఆర్ఎస్ బాధ్యతు అప్పగిస్తే.. హరీష్‌రావు వర్గం పార్టీ మారడం ఖాయమన్న వార్త హల్‌చల్ చేసింది. దీంతో హరీష్‌రావు మీడియా ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. పార్టీ విషయంలో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని హరీష్‌రావు స్పష్టంగా చెప్పారు. అంతేకాదు.. కేటీఆర్‌కు పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినా తనకు ఓకే అనేశారు. బీఆర్ఎస్‌లో ఎలాంటి విభేదాలు లేవని తాను పార్టీ మారుతానని వస్తున్న వార్తలన్నీ అసత్య ప్రచారాలే అని కొట్టిపారేశారు. హరీష్‌రావు పైకి అలా మాట్లాడుతున్నా లోపల గూఢార్థం ఏదో ఉందని విశ్లేషకుల భావన.

# బెయిల్ వచ్చినా బయటకు రాలేని పరిస్థితి...

ఎట్టకేలకు మే 13న సరిగ్గా అరెస్ట్ అయిన మూడు నెలల తర్వాత ఈ కేసులో వంశీకి బెయిల్ మంజూరు చేసింది విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుతోపాటు వంశీపై పాత కేసులు కూడా ఉన్నాయి. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితుడిగా ఉన్నారు వంశీ. ఆ తర్వాత గన్నవరం భూకబ్జా కేసు, చెరువను తవ్విన కేసు, భూ ఆక్రమణ కేసు ఇలా వరుసగా గన్నవరం, ఆత్కూరు, నూజివీడు, హనుమాన్ జంక్షన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న పెండింగ్ కేసులపై పీటీ వారెంట్లు దాఖలు చేశారు పోలీసులు. ఈ అన్నీ కేసుల్లో వంశీకి హైకోర్టు, సెషన్స్ కోర్టులో బెయిల్ లభించింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసు, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు ఉండగా వీటిలో కూడా సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మే 13న బెయిల్ వచ్చింది. ఇక గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు ఉంది. ఈ కేసులో మే 21 వరకు వంశీకి రిమాండ్ ఉంది. ఈ కేసులో కూడా బెయిల్ వస్తే వల్లభనేని వంశీకి జైలు నుంచి విముక్తి లభించి ఆయన విడుదలయ్యే అవకాశం ఉంటుంది.మరోవైపు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు వంశీ. ఈ విషయాన్ని (మే 13న) కోర్టులో న్యాయమూర్తికి చెప్పారు. దీంతో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించాలని న్యాయమూర్తి ఆదేశించారు. మన్న (మే 13న) వంశీకి విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మూడు గంటల పాటు వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఊపిరితిత్తుల సమస్యతో పాటు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న వైద్యులు గమనించినట్టు సమాచారం.

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు.



చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 6000 మంది ఉద్యోగులు తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించనుంది. 6000 మంది ఉద్యోగులు అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతిపెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందడానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు.

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## సమాచార కమిషనర్ల ప్రమాణం


### అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.



## లక్డీకపూల్‌లో మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం!

### మెట్రో స్టేషన్ సమీపంలో ప్రతిష్టాపనకు నిర్ణయం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత కొణిజేటి రోశయ్య స్మారకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిర్ణయించింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలోని లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న కూడలిలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించనున్నారు. తొమ్మిది అడుగుల ఎత్తు ఉండే ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు. జూలై 4వ తేదీన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా విశేష సేవలు అందించారు. ఆయన రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

## జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి

### గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్ధనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్ధనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్దనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది. విచారణ అనంతరం కోర్టు ఆయనకు శిక్ష విధించింది.

## నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు !

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ఫ్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

# కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం



(మొదటి పేజీ తరువాయి)

గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేశాయి. ఉసురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా చేపట్టిన ఆపరేషన్‌లో మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం ప్రకటించారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను బుధవారం బీజాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు వెల్లడించారు. సుమారు 21 రోజుల పాటు సాగిన ఈ కీలక ఆపరేషన్‌లో మృతి చెందిన 31 మంది మావోయిస్టులలో 16 మంది మహిళలు ఉన్నారని అధికారులు తెలిపారు. హతమైన మావోయిస్టులపై ప్రభుత్వం గతంలో మొత్తం రూ. 1.72 కోట్ల రివార్డును ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ ఎదురుకాల్పులు, ఆపరేషన్ క్రమంలో 18 మంది భద్రతా సిబ్బంది గాయపడినట్లు వెల్లడించారు. మరణించిన మావోయిస్టులలో ఇప్పటివరకు 20 మందిని గుర్తించామని, మరో 11 మందిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలం నుంచి 35 అత్యాధునిక ఆయుధాలను కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీన ప్రారంభమైన కర్రెగుట్ట ఆపరేషన్ మే 11వ తేదీ వరకు కొనసాగిందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు మొత్తం 174 మంది కరడుగట్టిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## బేగంపేట పైవంతెనకు త్వరలో మరమ్మతులు

### రూ. 14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనున్న బల్దియా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బేగంపేట పైవంతెనకు మంచి రోజులు రాబోతున్నాయి. వాహనదారులు బయటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్? ఎక్కువగా ఉండడం అలాగే అక్కడి రోడ్లు బాగోలేకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు రూ. 14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టాలని బల్దియా నిర్ణయించింది. బేగంపేట పైవంతెన నిర్మించేందుకు పనులు మొదలు పెట్టాలని, దీంతో ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్ విడుదల చేశారు. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకూ టెండరు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పైవంతెన పనులను ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలనుకుంటోంది. పనుల సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేసి ట్రాఫిక్?కి ఎలాంటి ఇబ్బందులు రాకుండా దారి మళ్లింపు చేపట్టాల్సి ఉంది. బేగంపేట రైల్వేస్టేషన్ వద్ద 1980లో పైవంతెనకు అప్పటి సీఎం టి. అంజయ్య శంకుస్థాపన చేశారు. మూడేళ్లకు పూర్తయింది. సికింద్రాబాద్, బేగంపేట మధ్య రాకపోకలకు అడ్డంకి తొలగినా రోజురోజుకూ రద్దీ పెరిగిపోయింది. దీంతో కొన్నేళ్లకు పాత సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ఆర్వోబీని అనుసంధానం చేస్తూ మరో వంతెనను నిర్మించారు. 40 ఏళ్ల కిందటి పిల్లర్ల మధ్య స్లాబుల అంచులు దెబ్బతిన్నాయి. స్లాబుల మధ్య ఎక్కువ దూరం పెరగడం, పిల్లర్లపై బేరింగులు బాగా దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనాలు తరచూ అదుపుతప్పి పడిపోతున్నాయి. బేగంపేట వైపు వచ్చే వాహనాలు విభాగినిని ఢీకొంటున్నాయి. బేరింగులను మార్చి స్లాబులు, గడ్డర్లను చక్కదిద్దుతామని, ఇంజక్షన్ విధానంలో ఫైన్ సిమెంట్‌ను దెబ్బతిన్న కాంక్రీటు దిమ్మెల్లోకి జొప్పించి మైక్రో కాంక్రీటింగ్‌తో పగుళ్లను త్వరలో పూర్తి చేస్తామని ఇంజినీర్లు తెలిపారు. బేగంపేట ఆర్వోబీ కింద రెండు నిరాశ్రయుల కేంద్రాలున్నాయి. దాదాపు 200 మంది వాటిలో ఆశ్రయం పొందుతున్నారు. కొంతమందిని వేరే కేంద్రాలకు తరలించాలని కోరుతూ యూసీడీ(అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అధికారులకు బల్దియా ఇంజినీర్లు లేఖ రాశారు. కొత్త పైవంతెనపై ఈ రెండేళ్లపాటు ఆయా కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం లేదా పూర్తిగా తొలగించే మార్గాలపై జీహెచ్ఎంసీ ఆలోచిస్తోంది. ఈసీఐఎల్, సైనిక్‌పురిని కంటోన్మెంట్‌తో కలిపే ఆర్.కె.పురం ఆర్వోబీ వరకు కొన్ని సంవత్సరాల నాటిది. పగుళ్లు, స్లాబుల మధ్య ఎక్కువ దూరం పెరగడంతో వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. లాలాపేట, అడిక్‌మెట్ ఆర్వోబీల మాదిరి ఆర్.కె.పురం ఆర్వోబీకి రూ. 4.6 కోట్లతో మరమ్మతులు నిర్వహిస్తామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.



## వరంగల్‌లో అందాల అతివల సందడి

### సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు

### వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** మిస్ వరల్డ్ కంటెస్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు. అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు.

# నేడు సరస్వతీ పుష్కరాలకు శ్రీకారం

### పుణ్యస్నానం చేయనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాలో ఉన్న కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో మే 15వ తేదీన ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాలను సిఎం రేవంత్ ప్రారంభించనున్నారు. విశేష ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సంతరించుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ పుష్కర ఘాట్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కాళేశ్వర త్రివేణి సంగమంలో నిర్వహించబడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుణ్యస్నానం ఆచరించేందుకు ఈ ప్రదేశాన్ని సందర్శించనున్నారు. ఆయన సందర్శనతో పుష్కరాల ఉత్సవం మరింత వైభవంగా సాగనుంది. కాళేశ్వరం త్రివేణి సంగమంలో సరస్వతి ఘాట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఈ ఘాట్ ప్రారంభంతో పాటు 12 యేళ్ల తరువాత జరుగుతున్న సరస్వతి పుష్కరాలు ప్రారంభమవుతాయి. పుష్కర కాలం 12 రోజుల పాటు ఉంటుంది, ఇందులో విశేష ఆధ్యాత్మికమైన వేళలు, యాగాలు , ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి 11.00 గంటల వరకు పుష్కర యాగాలు నిర్వహించబడతాయి. ఉదయం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి నవరత్న మాలహారతి కూడా ఏర్పాటు- చేయబడుతుంది. ఈ కార్యక్రమాలు భక్తులకీ, సందర్శకులకీ ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదిస్తాయి.



పుష్కర స్నానాలను ప్రతి రోజు ప్రాతఃకాలం ప్రారంభం నుండి ప్రారంభించాలి. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథునరాశిలో ప్రవేశిస్తే, పుష్కరకాలం ప్రారంభమవుతుంది. అంతర్వాహినిగా పరిగణించే సరస్వతి నది కాళేశ్వరం వద్ద ప్రవహిస్తుంది, దీనిని అనుసరించి పుష్కర స్నానాలు 15వ తేదీ ఉదయం 5:44 గంటలకు ప్రారంభం అవుతాయి. పుష్కర స్నానాలను ఆచరించడానికి భక్తుల కోసం తాత్కాలిక -టె-ంట్ సిటీ-లను ఏర్పాటు- చేయబడింది. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలు ప్రతి 12 సంవత్సరాల తరవాత సంభవిస్తాయి. ఈసారి బృహస్పతి జ్ఞానం, ఆధ్యాత్మికత, విద్యకి అధిపతి కాబట్టి, ఆయన నడిపించిన పుష్కరాలు రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరమైనదిగా భావిస్తున్నారు. ఈ పుష్కరాల ద్వారా రాష్ట్రం తన సంప్రదాయాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి మరింత అవకాశాన్ని పొందుతుంది. దీంతో సిఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబుకూడా రానున్నారు.

## ఎడిటోరియల్



## భారత నూతన ప్రధాన న్యాయమూర్తి

# జస్టిస్ బీఆర్ గవాయ్

భారత సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) పదవిని అలంకరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి అయిన ఆరవ మరాఠీ వ్యక్తి జస్టిస్ భూషణ్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ పి.బి. గజేంద్ర గడ్కర్, జస్టిస్ వై.వి. చంద్రచూడ్, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్, జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సీజేఐలుగా పనిచేశారు. అంతేకాదు, నాగ్‌పూర్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని చేపట్టిన మూడో వ్యక్తి జస్టిస్ గవాయ్. ఆయన కంటే ముందు, జస్టిస్ శరద్ బాబ్డే, జస్టిస్ ఎం. హిదయతుల్లా ఈ పదవి చేపట్టారు. నేపథ్యంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రయాణం, ఆయన నేపథ్యం, కీలక తీర్పులను ఒకసారి చూద్దాం.. మహారాష్ట్రలోని అమరావతి నగరంలో భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న జన్మించారు. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకుడైన రామకృష్ణ సూర్యభాన్(ఆర్ఎస్) గవాయ్ కుమారుడు. ఆర్ఎస్ గవాయ్ అమరావతి నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాజ్యసభ ఎంపీగా కూడా పనిచేశారు. కేరళ, బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన దీక్షభూమి స్మారక కమిటీ అధ్యక్షుడు కూడా. అమరావతిలో భూషణ్ గవాయ్ ప్రాథమిక విద్యను అభ్యసించారు. ముంబయిలో న్యాయవిద్యను చదివారు. 1985 మార్చి 16న బార్ కౌన్సిల్ సభ్యుడయ్యారు. 1987 వరకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి, మాజీ అడ్వకేట్ జనరల్‌తో కలిసి పనిచేశారు. గవాయ్ 1987లో బాంబే హైకోర్టులో స్వతంత్ర న్యాయవాద వృత్తిని ప్రారంభించి 1990 వరకు స్వతంత్రంగా ప్రాక్టీస్ చేశారు. తరువాత నాగ్‌పూర్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో ఆయన న్యాయవాద వృత్తిని కొనసాగించారు. నాగ్‌పూర్, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్లకు, అలాగే అమరావతి విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేశారు . 1992 ఆగస్టు నుంచి 1993 జులై వరకు, బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో గవాయ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులను నిర్వహించారు. హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌కు 2000 జనవరి 17న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయన నియమితులయ్యారు. 2003 నవంబర్ 14న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత, 2005 నవంబర్ 12న బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తి అయ్యారు గవాయ్. అక్కడ ఆయన అనేక కీలక తీర్పులు ఇచ్చారు. హైకోర్టు న్యాయమూర్తిగా 14 సంవత్సరాలు పనిచేసిన తర్వాత, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు గవాయ్. భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధమవుతున్న జస్టిస్ గవాయ్ ఆరు నెలల పాటు ఆ పదవిలో ఉంటారు. 2025 నవంబర్ 23న పదవీ విరమణ చేస్తారు.

**జస్టిస్ గవాయ్ కీలక తీర్పులు**

సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు. 'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును

# కాల్పుల విరమణపై విమర్శలు తగవు!

**యు**ద్ధాన్ని అర్థాంతరంగా ఆపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచింది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు

నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్నై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం



రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయపటడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

# ఆంధ్రప్రదేశ్ గ్రూప్1 పేపర్లను ప్రైవేటు టీచర్లతో దిద్దించారా?

**ఆం**ధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్- 1 పరీక్షల జవాబు పత్రాల వాల్యుయేషన్ కేసుకు సంబంధించి పోలీసులు కోర్టుకు వెల్లడించిన అంశాలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్సిటీ ప్రొఫెసర్లతో దిద్దించాల్సిన గ్రూప్-1 పేపర్లను.. నిబంధనలు పక్కనపెట్టి, ప్రైవేటు టీచర్లతో మొక్కుబడిగా దిద్దించినట్టు తమ విచారణలో తేలిందని పోలీసులు చెబు తున్నారు. ఏపీపీఎస్సీ సమక్షంలో వర్సిటీల్లోని కళాశాలల్లో మూల్యాంకనం చేయాల్సిన పేపర్లను అసలు సంబంధం లేని ఓ థర్డ్ పార్టీతో దిద్దించారని కోర్టుకు నివేదించారు. అయితే, నిబంధనల మేరకే మూల్యాంకనం చేయించామని ఈ కేసులో ఏ-గా ఉన్న ఐపీఎస్ అధికారి, అప్పట్లో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న సీతారామాంజనేయులు న్యాయాధికారి వద్ద హాజరు పరిచిన సమయంలో చెప్పారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మధుసూదన్.. సీతారామాంజనేయులు ఒత్తిడి చేయడం వల్లే ఈ మూల్యాంకనం కాంట్రాక్టు తీసుకున్నానని చెప్పినట్లు పోలీసులు న్యాయాధికారికి ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. .

**అసలేం జరిగింది?**

ఆంధ్రప్రదేశ్‌లో 2018 డిసెంబర్ 31న 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చింది. అదే ఏడాది మే 26న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించారు, నవంబర్ 1న ఫలితాలు విడుదలయ్యాయి. 9,679 మంది అర్హత సాధించగా 6,807 మంది 2020 డిసెంబరు 14 నుంచి 20 వరకు జరిగిన మెయిన్స్ పరీక్షలు రాశారు. అప్పట్లో కోవిడ్ ఉధృతంగా ఉండటంతో సంప్రదాయ విధానంలో కాకుండా డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల చేస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు 2021 ఏప్రిల్ 28న ఏపీపీఎస్సీ ఫలితాలను విడుదల చేసింది.

అయితే డిజిటల్ మూల్యాంకనం గురించి నోటిఫికేషన్‌లో పేర్కొనలేదని కొందరు అభ్యర్థులు వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు, ఫలితాల వెల్లడిపై స్టే విధించి, సంప్రదాయ విధానంలోనే మూల్యాంకనం చేయాలని ఆదేశాలిచ్చింది.

**అక్కడే వివాదం మొదలైంది..**

ఆ సమయంలో ఏపీపీఎస్సీ కార్యదర్శిగా పి. సీతారామాంజనేయులు (పీఎస్ఆర్) ఉన్నారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో నిబంధనల మేరకు మాన్యువల్‌గా మూల్యాంకనం చేసే సంస్థను టెండర్ ద్వారా ఎంపిక చేయాలి. 'పీఎస్ఆర్ అందుకు విరుద్ధంగా కొటేషన్ ఆధారంగా హైదరాబాద్‌కు చెందిన క్యామ్‌సైన్ సంస్థకు వర్క్ ఆర్డర్ జారీ చేశారు. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన పమిడికాల్వ మధుసూదన్‌కు చెందిన క్యామ్‌సైన్ సంస్థకు కనీసం చిన్నపాటి పరీక్షలైనా వాల్యుయేషన్ చేసిన అనుభవం లేదు. కేవలం ఈవెంట్లు,ఫంక్షన్లు ఆర్గనైజ్ చేసే సంస్థకు ఏకంగా గ్రూప్-1 జవాబు పత్రాల వాల్యుయేషన్ అప్పగించారు. ఆ సంస్థ కూడా నిబంధనలు పాటించలేదని మా విచారణలో తేలింది' అని పోలీసులు చెబుతున్నారు.

**నిబంధనలు పాటించలేదా?**

వర్క్ ఆర్డర్ ప్రకారం జవాబు పత్రాల వాల్యుయేషన్ చేసే వారిని ఏపీపీఎస్సీ ఎంపిక చేసి, ఆ జాబితాను క్యామ్‌సైన్ సంస్థకి అందించాలి. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో అనుభవం ఉన్న ప్రొఫెసర్లను ఎంపిక చేసి వారితోనే వాల్యుయేషన్ చేయించాలి. 'ఇక్కడ మాత్రం మూల్యాంకనం కోసం మధుసూదన్ వివిధ స్కూళ్లలో పనిచేసే ప్రైవేటు టీచర్లను, కనీస విద్యార్హత లేని చిన్నపాటి ఉద్యోగాలు చేసే మొత్తం 66 మందిని నియమించుకున్నారు. నిబంధనల మేరకు వాల్యుయేషన్‌ను ఏపీపీఎస్సీ నిర్దేశిరచిన విద్యాసంస్థల్లోనే నిర్వహించాలి. కానీ, క్యామ్‌సైన్ సంస్థ మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్‌లో ఈ వాల్యుయేషన్ చేపట్టింది. అసలు మాన్యువల్‌గా మూల్యాంకనం చేయకుండా తామిచ్చిన మార్కులను ఓఎంఆర్ షీట్లపై నమోదు చేసి, సంతకం చేస్తే చాలని క్యామ్‌సైన్ ప్రతినిధులు వారికి చెప్పారు' అని పోలీసులు కోర్టుకి అందించిన నివేదికలో పేర్కొన్నారు. అదేవిధంగా హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరిపిన క్యాంపులో సీసీ కెమెరాలు కూడా లేవని తేలినట్టు పోలీసులు కోర్టుకు తెలిపారు. మొత్తంగా మాన్యువల్ మూల్యాంకనానికి

సంబంధించిన ఏ ప్రక్రియనూ పాటించలేదని పేర్కొన్నారు.

**కేసు ఎప్పుడు పెట్టారంటే..**

ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన తెలుగుదేశం.. అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ చేపట్టింది. ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి అందిన నివేదిక మేరకు సీతారామాంజనేయులు, మధుసూదన్‌పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ డీజీపీకి ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలోనే పి.సీతారామాంజనేయులుపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో గత నెలాఖరులో కేసు నమోదైంది. మోసం, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, సాక్ష్యాల తారుమారు, నేరపూరిత కుట్ర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, విచారణాధికారిగా నందిగామ ఏసీపీ ఏడీజీ తిలక్‌కి బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక బృందాలతో విచారణ చేపట్టిన తిలక్... హైదరాబాద్‌లో ఉన్న ఏ?2 పమిడి కాల్వ మధుసూదన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. ఇప్పటికే ముంబయి నటి జత్వానీ కేసులో రిమాండ్‌లో ఉన్న సీతారామాంజనేయులును ఈ కేసులో పీటీ వారెంట్ కింద విజయవాడలోని ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో గత గురువారం హాజరుపరచగా, ఏపీపీ వాదనల తర్వాత న్యాయాధికారి మే 22 వరకు రిమాండ్ విధించారు.

**'నాకు తెలియకుండానే అన్నీ చేశారు'**

'2021 నవంబర్ 26 వరకు నేను ఏపీపీఎస్సీ చైర్మన్‌గానే ఉన్నాను. నేను ఉన్నప్పుడే మెయిన్స్ పరీక్షలు జరిగాయి. నేను చైర్మన్‌గా ఉండగానే నాకు సంబంధం లేకుండా అన్నీ చేసేవాళ్లు. ఆ తర్వాత కార్యదర్శిగా పీఎస్ఆర్‌ను నియమించారు. దీంతో అంతా ఆయన ఇష్టారాజ్యమైంది' అని గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్‌గా పనిచేసిన ఉదయభాస్కర్ అంటున్నారు. గ్రూప్ పరీక్షలు రాసిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నపై మాట్లాడుతూ.. 'ప్రస్తుతం ఆ విషయం కోర్టులో ఉంది. ఇప్పటికే అపాయింట్‌మెంట్‌లు అయిపోయాయి. మొదట ప్రభుత్వం, సర్వీస్ కమిషన్ అండర్ టేకింగ్ తీసుకుని, అపాయింట్‌మెంట్‌లకు అనుమతిచ్చింది కోర్టు. ఆ తర్వాత విచారణలో నియామకాల్ని రద్దు చేసింది సింగిల్ జడ్జి బెంచీ. దీంతో, తీర్పును డివిజన్ బెంచీలో అప్పీల్ చేసింది ఏపీపీఎస్సీ. విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది ' అని వివరించారు.



# గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ గాంధీ భవన్ లోని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చాంబర్ ఎదుట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు బుధవారం నిరసన చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. పార్టీకి అండగా నిలిచిన మహిళా నేతలకు గౌరవం లేకుండా, పదవులు, ప్రభుత్వం, కార్పొరేషన్ లలో ఉన్నతస్థానాలు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ బంధువులకే కేటాయిస్తున్నారంటూ ఆరోపించారు. పలు సంవత్సరాలుగా కుటు-ంబ బాధ్యతలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేస్తున్న తమకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.






# టిడిపి పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం

**మూడుసార్లు ఒకే పదవిలో ఉన్నవారికి ఉద్వాసన**

**ఆరేళ్లుగా ఉన్న పార్టీ మండల అధ్యక్షుల మార్పు**

**లోకేశ్ ప్రతిపాదనలకు పార్టీలో ఆమోద ముద్ర**

**అమరులైన వారికి సంఘీభావంగా 16, 17, 18ల్లో తిరంగా ర్యాలీలు**

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సాయంత్రం అమరావతిలో జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీకి చెందిన ఒకే పదవిలో మూడుసార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ ప్రతిపాదనకు తెలుగుదేశం పొలిట్ బ్యూరో ఓకే చెప్పింది. మూడు పర్యాయాలు ఆరు ఏళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర పదవి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. నెలకో సంక్షేమ పథకం అమలు చేసేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం చేసింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో మహానాడు నిర్వహణకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఈ నెల 27న చంద్రబాబు నామినేషన్ దాఖలు చేయనున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావం గా 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహుచాలని పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి అన్ని నియోజకవర్గాల్లో తిరంగా ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు భీమా



త్వరగా అందేలా చర్యలకు నిర్ణయం చేశారు. మహానాడు లోగా పార్టీ సంస్థాగత ఎన్నికలు, కమిటీ-లు పూర్తి చేయాలని నిర్ణయించారు. దాదాపు మూడు గంటలపాటు- సాగిన పొలిట్ బ్యూరో సమావేశంలో 12అంశాలపై చర్చుచారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ అమరులకు సంతాపం తెలిపింది. టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశ నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఇటీవల చనిపోయిన పార్టీ నేతలు శ్రేణులకు పొలిట్ బ్యూరో నివాళులర్పించింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలకు పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసింది. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. కడపలో తొలిసారి నిర్వహించే మహానాడుకు ఎంతో ఘనంగా ఏర్పాట్లు-చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తక్కువ సమయమే ఉన్నా ఎవరికీ ఏ లోటూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు చెప్పారు. శతాబ్దాల రాయలసీమ సమస్యల పరిష్కారానికి మహానాడు వేదిక కానుందన్నారు. కడప గడ్డపై యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలుకు మహానాడు నాంది పలకనుంది. లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీతో మహానాడు నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరిం చాలని నిర్ణయించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయించారు.



## లాజిస్టిక్ హబ్‌గా ఏపి అభివృద్ధి

**షిప్పింగ్ శాఖ మంత్రి సోనోలవాల్‌తో రామ్మోహన్ చర్చలు**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలుగా అభివృద్ధి పరచాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి భావిస్తుంది. ఆ క్రమంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధికి ఉప్పు భూముల వినియోగాన్ని గుర్తించి వాటిని ఆప్టిమైజ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సోనోవాల్ దృష్టికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకు వెళ్లారు. బుధవారం న్యూఢిల్లీలో షిప్పింగ్ శాఖ మంత్రి సోనోవాల్‌తో మంత్రి రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు. 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీరంతో పాటు- 42 లక్షలకుపైగా మత్స్యకార సమాజం ఉన్న రాష్ట్రమని మంత్రి సోనోవాలాకు మంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు. దేశ సముద్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సిద్ధంగా ఉందని తెలిపారు. ఓడరేవుల అభివృద్ధి ద్వారా సముద్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు-, మెరైన్ ఇన్నోవేషన్‌కు ఏపీ కేంద్ర బిందువుగా మారేలా చర్యలు తీసుకోవాలని షిప్పింగ్ మంత్రి సోనోవాలాను రామ్మోహన్ నాయుడు కోరారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో నౌకాశ్రయం, ఓడరేవుకు సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఇరువురు మంత్రులు చర్చించారు.

## ఆధిపత్య పోరే హత్యకు కారణం

**వీరయ్య చౌదరి కేసును ఛేదించిన పోలీసులు**

**ఒంగోలు,(క్రైమ్ మిర్రర్):** తెదేపా నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు మిస్టరీని ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. ఈ హత్య కేసులో 11 మంది నిందితులను గుర్తించామని జిల్లా ఎస్పీ దామోదర్ వెల్లడించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ.. 9 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. మృతుడు వీరయ్య స్వగ్రామం అమ్మనబ్రోలుకి చెందిన ఆళ్ళ సాంబయ్య ఈ హత్య కేసులో ప్రధాన కుట్రదారుడిగా తమ దర్యాప్తులో గుర్తించామన్నారు.ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన వీరయ్య చౌదరి ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 7.30 గంటల సమయంలో ఒంగోలులోని ఆయన కార్యాలయంలో దారుణ హత్యకు గురయ్యారు. కత్తులతో ఆయన్ను 53సార్లు విచక్షణారహితంగా పొడిచి హతమార్చారు. ఆపై స్కూటీ, ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. అధికార పార్టీ నేత హత్యతో జిల్లా పోలీసులు దర్యాప్తును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. 9 మంది నిందితులను అరెస్టు చేసి బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ వెల్లడించారు. వీరయ్య చౌదరి హత్యకు ప్రధాన సూత్రధారి ఆళ్ల సాంబయ్య అలియాస్ సిద్ధాంతి. అమ్మనబ్రోలు గ్రామంలో అధిపత్యపోరే హత్యకు ప్రధాన కారణం. రాజకీయ కక్షలతో పాటు- ఇసుక వ్యవహారంలోనూ సాంబయ్యతో వీరయ్య చౌదరికి విభేదాలున్నాయి. ఈ నేపథ్యంలో కిరాయి వ్యక్తుల సాయంతో వీరయ్యచౌదరిని హతమార్చారు. బోర్లగుంట వినోద్ కుమార్, తువ్వర వంశీకృష్ణ, బెల్లంకొండ వెంకట గౌతమ్, మన్నెం తేజ, మార్టూరి కిరణ్ కుమార్, షేక్ సమీర్, ఆళ్ల సాంబయ్య, వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరి, తోట శ్రీనివాసరావులను అరెస్టు చేశాం. నిందితుల వద్ద నుంచి 7 సెల్‌ఫోన్లు, 3 కత్తులు స్వాధీనం చేసుకున్నాం అని ఎస్పీ వివరించారు.

## పశు సంవర్ధక శాఖలో కీలక మార్పులు

**ఆధార్ తరహాలో పశువులకు గోధార్**

**తిరుపతి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచన**

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** పశు సంవర్ధక శాఖలో కీలక మార్పులు చెయ్యడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. మనుషులకు ఆధార్ తరహాలో పశువులకు గోధార్‌పై కసరత్తు చెయ్యాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ కాంక్లేవ్‌లో స్టార్టప్ ప్రతినిధులు వివిధ అంశాలను సీఎంకు వివరించారు. బుధవారం ఉదయం విజయవాడలో స్టార్టప్ కంపెనీలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. మనుషులకు ఆధార్ లాగా పశువులకు గోదార్‌ను తెస్తున్నట్టు స్టార్టప్ కంపెనీలు సీఎం చంద్రబాబుకు ప్రజెంటేషన్ ఇచ్చాయి. దీనిపై ఆసక్తి చూపిన చంద్రబాబు.. తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. తిరుపతి జిల్లాలోని అన్ని పశువులకు గోదార్ అనుసంధానం చేయాలన్నారు. కోళ్లకు వచ్చే వ్యాధులను గుర్తించటం, వాటి ఆరోగ్య విషయాలు తెలుపటంపై ప్రత్యేక యాప్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు స్టార్టప్ కంపెనీలకు కోరారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు- భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి..

ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటు-లో ఉంది. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికం. నా ఆలోచన ఒకటే. మనం బాగుంటేనే చాలదు.. తిరిగి సమాజానికి ఇవ్వాలని చంద్రబాబు అన్నారు.

# వీకెండ్ ఇల్లు.. రూ.10 కోట్లయినా పర్లేదు..!

**వీకెండ్ వస్తే చాలు పబ్‌కో.. సినిమాలు, షికార్లకో వెళ్లే నగరవాసులు.. క్రమంగా ఇంటి వద్దే ఉంటున్నారు. అయితే ఈ ఇళ్లు కాస్త ప్రత్యేకమైనవండోయ్! కాలుష్యం, రణగొణ ధ్వనులకు దూరంగా, ప్రశాంతమైన పచ్చని వాతావరణంలో ఉంటే వీకెండ్ లేదా హాలిడే హోమ్స్‌కు పరుగులు పెడుతున్నారు. ఎంచక్కా కుటుంబంతో కలిసి వారాంతాన్ని అక్కడే గడిపేస్తున్నారు. కరోనాతో వీకెండ్ హోమ్స్‌కు ఆదరణ పెరిగింది.**



### పెట్టుబడులు పెరిగాయి..

29 శాతం మంది హెచ్‌ఎన్‌ఐలు హాలిడే హోమ్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. లగ్జరీ హాలిడే హోమ్‌కు రూ.5%-%10 కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయాలని 71 శాతం మంది భావిస్తున్నారని లగ్జరీ రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ సంస్థ ఇండియా సోథెబీ ఇంటర్నేషనల్ రియల్టీ ఒక నివేదిక విడుదల చేసింది. 29 శాతం మంది రూ.10 కోట్ల పైన ధర ఉన్నా పర్వాలేదని చెప్పారు. లగ్జరీ అపార్ట్‌మెంట్ లేదా విల్లా అయితే రూ.10%-%25 కోట్ల వరకు పెట్టుబడికి సుముఖంగా ఉన్నట్లు 69 శాతం మంది చెప్పారు. 21 శాతం మంది రూ.5%-%10 కోట్ల బడ్జెట్‌లో, మిగిలిన 10 శాతం మంది రూ.25 కోట్లకు పైగా బడ్జెట్‌లో ఇల్లు తీసుకోవాలని అనుకుంటున్నారు.

### వచ్చే రెండేళ్లలో రెట్టింపు..

200 హెచ్‌ఎన్‌ఐల అభిప్రాయాల ఆధారంగా దేశంలోని 8 ప్రధాన పట్టణాల్లో(హైదరాబాద్ సహా) రియల్ ఎస్టేట్ ధోరణులపై ఈ సంస్థ నివేదిక రూపొందించింది. సంపన్నుల్లో రియల్ ఎస్టేట్ పట్ల ధోరణి మారిందనడానికి ఈ ఫలితాలే నిదర్శమని పేర్కొంది. వచ్చే రెండేళ్లలో కొనుగోళ్లకు సముఖంగా ఉన్నామని చెప్పిన 75 శాతం మంది ప్రాధాన్యతలు గమనిస్తే.. 89 శాతం మంది ఖరీదైన ఇళ్లు(సిటీ అపార్ట్‌మెంట్లు, బంగళాలు, హాలిడే హోమ్స్)పట్ల ఆసక్తిగా ఉన్నారు. 11 శాతం మంది ఖరీదైన వాణిజ్య ఆస్తులను కొనుగోలు చేయాలనుకుంటున్నారు. ముఖ్యంగా గడిచిన 18 నెలల్లో ఇల్లు కొనుగోలు చేసినట్లు 26% మంది చెప్పారు. వారి జీవనశైలిని మెరుగుపరుచుకోవడం, మంచి పెట్టుబడులను సొంతం చేసుకునే ఆలోచనతోనే వారు కొన్నారు. రెండు మూడేళ్లలో హెచ్‌ఎన్‌ఐలు, అల్ట్రా హెచ్‌ఎన్‌ఐలు ఖరీదైన ఇళ్లను సొంత వినియోగానికే కొనుగోలు చేశారు. మంచి పెట్టుబడి అవకాశం కోసం కొనుగోలు చేయడం అంటే అది బుల్లిష్ ధోరణికి సంకేతమని ఓ సంస్థ తెలిపింది.



## పెరగనున్న మెర్సిడెస్ బెంజ్ కార్ల రేట్లు

ఢిల్లీ: లగ్జరీ కార్ల దిగ్గజం మెర్సిడెస్ బెంజ్ ఇండియా తమ కార్ల ధరలను ఈ ఏడాది రెండు దఫాల్లో మూడు శాతం వరకు పెంచనుంది. విదేశీ మారక ద్రవ్య విలువల్లో తీవ్ర హెచ్చుతగ్గుల ప్రభావాలను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. దీని ప్రకారం వివిధ మోడల్స్‌ను బట్టి (సి 200 నుంచి మేబ్యాక్ ఎస్ 680 వరకు) జూన్ నుచి రేట్లు రూ. 90,000 నుంచి రూ. 12.2 లక్షల వరకు పెరగనున్నాయి. తదుపరి సెప్టెంబర్ నుంచి 1.5 శాతం వరకు రేట్లు పెరుగుతాయి. గత నాలుగు నెలల్లో యూరోతో పోలిస్తే రూపాయి విలువ దాదాపు పది శాతం తగ్గిందని, ఫలితంగా వ్యయాలపరమైన ఒత్తిళ్లు పెరిగాయని అయ్యర్ పేర్కొన్నారు. దీంతో స్వల్ప భారాన్ని కొనుగోలుదారులకు బదలాయించక తప్పని పరిస్థితి ఏర్పడిందని వివరించారు.

## 24 గంటల్లో 8000 బుకింగ్స్: దూసుకెళ్తున్న విండ్సర్ ఈవీ ప్రో



జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా లాంచ్ చేసిన కొత్త 'విండ్సర్ ఈవీ ప్రో' ఎలక్ట్రిక్ కారు బుకింగ్స్ ప్రారంభమైన కేవలం 24 గంటల్లో 8,000 కంటే ఎక్కువ బుకింగ్స్ పొందింది. కాగా కంపెనీ ఈ కారు ధరలను కూడా ఇప్పుడు రూ. 60000 వరకు పెంచింది. దీంతో విండ్సర్ ఈవీ ప్రో ప్రారంభ ధర రూ. 18.10 లక్షలకు (ఎక్స్ షోరూమ్) చేరింది. ఎంజీ మోటార్ ఇండియా లాంచ్ చేసిన కొత్త విండ్సర్ ఈవీ ప్రో.. ఇప్పుడు 52.9 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ కలిగి 449 కిమీ రేంజ్ అందిస్తుంది. ఇందులో ఎలక్ట్రిక్ మోటారు 136 హార్స్ పవర్, 200 Nm టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. చూడటానికి సాధారణ ఎంజీ విండ్సర్ ఈవీ ప్రో మాదిరిగా ఉన్నప్పటికీ.. ఇందులో కొన్ని అప్డేటెడ్ ఫీచర్స్ ఉన్నాయి. ఈ లేటెస్ట్ వెర్షన్ లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ కూడా పొందుతుంది. అంతే కాకుండా ఇది సెలాడాన్ బ్లూ, అరోరా సిల్వర్, గ్లేజ్ రెడ్ అనే మూడు కొత్త కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది.

## తగ్గినట్టే తగ్గి.. తులం బంగారం ఇప్పుడు..



దేశంలో బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరిగాయి. క్రితం రోజున భారీగా క్షీణించిన పసిడి ధరలు నేడు (మే 10) కాస్త ఎగిశాయి. మరోసారి తగ్గుతుందని ఆశించిన కొనుగోలుదారులకు నేడు నిరాశ ఎదురైంది. మే 10 నాటికి దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్, 22 క్యారెట్ బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి..

**తెలుగు రాష్ట్రాల్లో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.98,680
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.90,450

హైదరాబాద్, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, స్థానిక జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు,జీఎస్టీ కారణంగా కొంత వ్యత్యాసం కనిపిస్తుంది. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు నేడు వరుసగా రూ.330, రూ.300 చొప్పున పెరిగాయి.

## వాణిజ్య యుద్ధానికి తెర పడేనా?

### అమెరికా- చైనా అధికారుల టారిఫ్ చర్చలు మొదలు



జెనీవా: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా ట్రెజరీ కార్యదర్శి, అత్యున్నత వాణిజ్య ప్రతినిధి శనివారం ఉన్నతస్థాయి చైనా అధికారులతో చర్చలు ప్రారంభించారు. ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌లు ప్రీమియర్ హీ లిఫెంగ్ నేతృత్వంలోని చైనా ప్రతినిధి బృందంతో సమావేశాలు ప్రారంభించారని చైనాకు చెందిన షిన్హువా న్యూస్ ఏజెన్సీ తెలిపింది. రెండు వైపుల దౌత్యవేత్తలు కూడా చర్చలు ప్రారంభమయ్యాయని ధ్రువీకరించారు. చర్చలు ఎక్కడ జరుగుతున్నాయనే కచ్చితమైన ప్రదేశాన్ని మాత్రం వారు బహిర్గతం చేయలేదు. ఈ టారిఫ్ చర్చలు పురోగతి సాధించే అవకాశం కనిపిస్తోందని సమాచారం. రెండు దేశాలు ఒకదానికొకటి విధించుకున్న భారీ టారిఫ్‌లు తగ్గించుకుంటాయనే ఆశలు చిగురిస్తున్నాయి. ఇది ప్రపంచ మార్కెట్లు, పసిఫిక్ మహాసముద్రం రెండు వైపులా అమెరికా-చైనా వాణిజ్యంపై ఆధారపడిన కంపెనీలకు ఉపశమనం కలిగించే చర్యగా భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి విదితమే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు.

# రియల్టీకి డేటా సెంటర్స్ దన్ను

**అదనంగా 50 మిలియన్ చ.అ. అవసరం**

**2030 నాటికి అంచనాలు .. డెలాయిట్ నివేదిక**



న్యూఢిల్లీ: దేశీయంగా కృత్రిమ మేథకు డిమాండ్‌తో డేటా సెంటర్లు గణనీయంగా పెరగనున్న నేపథ్యంలో 2030 నాటికి అదనంగా 45-50 మిలియన్ చ.అ. రియల్ ఎస్టేట్ అవసరం ఏర్పడనుంది. అలాగే 40-45 టెరావాట్-అవర్స్ (టీడబ్ల్యూహెచ్) విద్యుత్ కూడా కావాల్సి రానుంది. 'భారత ఏఐ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల్లోకి పెట్టుబడుల ఆకర్షణ' పేరిట డెలాయిట్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. వ్యయాలపరమైన ప్రయోజనాలు, పునరుత్పాదక విద్యుత్‌పై ప్రధానంగా దృష్టి పెట్టడం, వ్యూహాత్మక స్థానంలో ఉండటం తదితర అంశాలు భారత్‌కి సానుకూలాంశాలని వివరించింది. అయితే, అంతర్జాతీయంగా ఏఐ హబ్‌గా ఎదగాలంటే కీలకమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడం, నిపుణుల లభ్యత, విధానాల్లో అంతరాలను తొలగించడం మొదలైనవి ప్రధానంగా ఉంటాయని పేర్కొంది. ప్రపంచ స్థాయి ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే రియల్ ఎస్టేట్, విద్యుత్, కనెక్టివిటీ, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు, నిపుణులు, విధానాలు అనే ఆరు అంశాలు మూల స్తంభాలుగా ఉంటాయని నివేదిక తెలిపింది. నేషనల్ బిల్డింగ్ కోడ్‌లో డేటా సెంటర్ల కోసం ప్రత్యేక కేటగిరీని ఏర్పాటు చేయాలని సూచించింది.

**నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు..**

- డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు అనుమతుల ప్రక్రియను సరళతరం, వేగవంతం చేయాల్సి ఉంటుంది.
- విధానాలపరంగా మద్దతు కల్పించాలి. డేటా లోకలైజేషన్ నిబంధనలను క్రమబద్ధీకరించాలి. ప్రత్యేక డేటా సెంటర్ జోన్లను ఏర్పాటు చేయాలి. ఇవి భారతదేశ ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు తోడ్పడతాయి.
- డేటా సెంటర్ల వేగవంతమైన విస్తరణ వల్ల పవర్ గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు, మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు అత్యవసరంగా భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయి.
- దేశీయంగా నెట్‌వర్క్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌పరంగా పరిమితులు, గట్టిగా ఆధారపడలేని హై%-%స్పీడ్ ఇంటర్నెట్ మొదలైన వాటి పరిమితుల వల్ల డేటా సెంటర్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉండొచ్చు.

## ప్రాపర్టీ షేర్ మళ్లీ ఐపీవో బాట

### సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు

న్యూఢిల్లీ: రియల్టీ రంగ కంపెనీ ప్రాపర్టీ షేర్ ఇన్వెస్ట్‌మెంట్ మరోసారి పబ్లిక్ ఇష్యూకి రానుంది. ప్రాప్‌షేర్ టైటానియా కోసం క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. తద్వారా రూ. 472 కోట్లు సమీకరించే ప్రణాళికలు ప్రకటించింది. దేశీయంగా తొలి చిన్న, మధ్యతరహా(ఎస్ఎం) రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్(రీట్)గా లిస్టయిన ప్రాపర్టీ షేర్ రెండో ఎస్ఎం రీట్ ఐపీవో చేపట్టనుంది. ఇష్యూలో భాగంగా ప్రాప్‌ర్ టైటానియా రూ. 472 కోట్ల విలువైన యూనిట్లను తాజాగా జారీ చేయనుంది. టైటానియా ముంబైలోని జీ కార్ప్ టెక్ పార్క్‌లో 4,37,973 చదరపు అడుగుల గ్రేడ్-ఏ ఆఫీస్ సౌకర్యాలను కలిగి ఉంది. డిసెంబర్‌లో ప్రాప్‌ర్ ప్లాటినా ఐపీవో ద్వారా ప్రాపర్టీ షేర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ రూ. 353 కోట్లు సమీకరించింది. ఇది తొలి ఎస్ఎం రీట్ పథకంకాగా.. రూ. 50%-%500 కోట్ల మధ్య విలువైన ఆస్తులుగల సంస్థలకు సెబీ ఈ విభాగాన్ని ప్రవేశపెట్టింది. కాగా.. యూనిట్స్ బీఎస్ఈలో లిస్టకానున్నాయి.



## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

### సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి

### ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు. ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి.

## పాక్‌పై అంతర్జాతీయ మద్దతు కూడగడుతున్న భారత్!

### ఆస్ట్రియా, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రులతో జైశంకర్ సంభాషణ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ తన దౌత్యపరమైన కార్యాచరణను ముమ్మరం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా, పాకిస్థాన్‌పై ద్వైపాక్షికంగా ఒత్తిడి పెంచేందుకు, అంతర్జాతీయ సమాజానికి వాస్తవాలను వివరించేందుకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదని భారత్ స్పష్టం చేస్తోంది. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆస్ట్రియా విదేశాంగ శాఖ మంత్రి బీట్ మెయిన్ల్-రైసింగర్‌తో ఫోన్‌లో సంభాషించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ, ఉగ్రవాదం విషయంలో భారత్ ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాలు, అణ్వస్త్రపరమైన బెదిరింపులకు వ్యతిరేకంగా పోరాడాలనే అంశంపై ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జైశంకర్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంపై కూడా వారు చర్చించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదే క్రమంలో, మంగళవారం నాడు ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో కూడా జైశంకర్ ఫోన్లో మాట్లాడారు. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరిని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌పై సైనిక చర్య తీసుకోవడానికి గల కారణాలను వివరిస్తూ, ఉగ్రవాద నిర్మూలనలో తమకు మద్దతు కొనసాగించాలని కోరారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్థాన్ విషయంలో భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల గురించి చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, యూకే, రష్యా వంటి కీలక దేశాలతో సహా సుమారు 70 దేశాల దౌత్యాధికారులకు భారత విదేశాంగ శాఖ ప్రత్యేకంగా వివరించింది. ఉగ్రవాద నిర్మూలనకు భారత్ తీసుకుంటున్న చొరవ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల గురించి వారికి సమగ్రంగా తెలియజేసింది. ఈ సమావేశాల ద్వారా, పాకిస్థాన్ ఉగ్రవాదానికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకువెళ్లి, ఆ దేశంపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా భారత్ అడుగులు వేస్తోంది.

## పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం..

### భవిష్యత్తులోనూ అండగా ఉంటాం

### టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో, ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ తమకు నిజమైన మిత్రదేశమని, భవిష్యత్తులోనూ ఆ దేశానికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కాల్పుల విరమణకు సంబంధించి టర్కీకి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధన్యవాదాలు తెలిపిన నేపథ్యంలో, ఎర్డోగాన్ ఆయనను అభినందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "నా విలువైన మిత్రుడు షెహబాజ్ షరీఫ్.. టర్కీ-పాకిస్థాన్‌ల మధ్య సోదరభావం అనేది నిజమైన స్నేహానికి నిదర్శనం. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే దీన్ని కొనసాగిస్తాయి" అని ఎర్డోగాన్ పేర్కొన్నారు. టర్కీలో శాంతి, స్థిరత్వాన్ని కోరుకున్నట్లే పాకిస్థాన్‌లో కూడా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. వివాదాల పరిష్కారంలో చర్చలు, రాజీకి ప్రాధాన్యం ఇస్తున్న పాక్ ప్రభుత్వ విధానాన్ని తాము అభినందిస్తున్నట్లు చెప్పారు. "గతంలో మంచి, చెడు సమయాల్లో అండగా నిలిచినట్లే.. భవిష్యత్తులోనూ పాక్‌కు అండగా ఉంటాం. పాకిస్థాన్-టర్కీ దోస్తీ జిందాబాద్!" అంటూ ఎర్డోగాన్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పాక్ ప్రధానిని 'విలువైన మిత్రుడు'గా ఆయన అభివర్ణించడం గమనార్హం. మరోవైపు, పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పుడు, ప్రతిగా పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఈ సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపింది. డ్రోన్లతో పాటు యుద్ధనౌకను కూడా పంపించినట్లు వార్తలు వచ్చాయి. సైనిక సాయం కూడా చేసిందని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, శత్రుదేశానికి సాయం చేస్తున్న టర్కీపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 'బాయ్‌కాట్ టర్కీ' నినాదంతో సామాజిక మాధ్యమంలో విస్తృత ప్రచారం సాగుతోంది.

## వైసీపీకి వరుస షాక్‌లు

### కడప మేయర్ సురేశ్‌బాబుపై అనర్హత వేటు




ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

### యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి

### చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు

### పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు. చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది. ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉగ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు. ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడింది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

## భర్త అక్రమ సంబంధం భార్య పట్ల క్రూరత్వం కిందికి రాదు

### ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భర్తకు వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది భార్య పట్ల క్రూరత్వంగానీ, ఆమె ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాబోదని ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మృతురాలిని ఉద్దేశపూర్వకంగా వేధించినట్లు లేదా హింసించినట్లు నిరూపించనంత వరకు దీనిని నేరంగా పరిగణించలేమని పేర్కొంది. వివాహం జరిగిన ఐదేళ్ల లోపే, 2024 మార్చి 18న అత్తవారింట్లో అనుమానాస్పద రీతిలో మరణించిన భార్య కేసులో, ఐపీసీ సెక్షన్లు 498%ూ% (క్రూరత్వం), 304-%దీ% (వరకట్న మరణం), 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ) కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడైన భర్తకు ఈ సందర్భంగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేసులో నిందితుడైన భర్తకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. ఇందుకు మద్దతుగా కొన్ని వీడియోలు, చాట్ రికార్డులను కూడా కోర్టు ముందుంచారు. అయితే, జస్టిస్ సంజీవ్ నరులా ధర్మాసనం ఈ వాదనలను పరిశీలించింది. "ఒకవేళ అలాంటి సంబంధం ఉందనుకున్నప్పటికీ, ఆ సంబంధాన్ని మృతురాలిని వేధించేలా లేదా హింసించేలా కొనసాగించినట్లు రుజువు చేస్తే తప్ప, కేవలం వివాహేతర సంబంధం ఉన్నంత మాత్రాన అది ఐపీసీ సెక్షన్ 498%ూ% కింద క్రూరత్వంగానీ, సెక్షన్ 306 కింద ఆత్మహత్యకు ప్రేరేపణగానీ కాదని చట్టం స్పష్టం చేస్తోంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. అంతేకాకుండా, వివాహేతర సంబంధం అనేది ఐపీసీ సెక్షన్ 304%దీ% (వరకట్న మరణం) కింద నిందితుడిని దోషిగా నిర్ధారించడానికి తగిన ఆధారం కాదని కోర్టు అభిప్రాయపడింది. వేధింపులు లేదా క్రూరత్వం అనేవి వరకట్న డిమాండ్లతో ముడిపడి ఉండాలని, లేదా మరణానికి కొంతకాలం ముందు జరిగిన నిరంతర మానసిక హింస అయి ఉండాలని స్పష్టం చేసింది. నిందితుడు మార్చి 2024 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడని, దర్యాప్తు పూర్తయి చార్జిషీట్ కూడా దాఖలు చేసినందున, ఇకపై అతడిని నిర్బంధంలో ఉంచడం వల్ల ప్రయోజనం లేదని కోర్టు పేర్కొంది. విచారణ కూడా సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశం లేదని తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం గానీ, నిందితుడు పారిపోయే అవకాశం గానీ లేదని కోర్టు వ్యాఖ్యానించింది. బెయిల్ మంజూరు చేయడం అనేది శిక్షించడం లేదా నిరోధించడం కాదని, అది నిందితుడి హక్కు అని గుర్తు చేసింది. మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం, నిందితుడికి తన సహోద్యోగినితో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంపై ప్రశ్నించినందుకు ఆమెను శారీరకంగా హింసించాడని ఆరోపించారు. అంతేకాకుండా, తాను కొన్న కారు ఈఎంఐలను మృతురాలి కుటుంబం నుంచి చెల్లించాలని తరచూ ఒత్తిడి తెస్తూ, గృహహింసకు పాల్పడేవాడని కూడా వారు తెలిపారు. అయితే, మృతురాలు బతికున్నప్పుడు గానీ, ఆమె కుటుంబ సభ్యులు గానీ వరకట్న వేధింపులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని కోర్టు గమనించింది. ఈ అంశం, వరకట్న సంబంధిత వేధింపుల ఆరోపణల తక్షణతను, విశ్వసనీయతను ప్రాథమికంగా బలహీనపరుస్తోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, రూ.50,000 వ్యక్తిగత పూచీకత్తుతో పాటు, అంతే మొత్తానికి ఇద్దరు హామీదారులు సమర్పించాలన్న షరతుపై నిందితుడిని విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

## 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

### వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు.

# అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

### దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు

### రూ. 22వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం

### 16న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్

**అనంతపురం, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్‌గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది.



# ఐపీఎల్‌లో 'తాత్కాలిక క్రికెటర్లు'.. ఫ్రాంచైజీల పాలిట వరంలా బీసీసీఐ నిర్ణయం..!

ఐపీఎల్ 18వ సీజన్ తదుపరి మ్యాచ్‌లకు అన్ని జట్లు సన్నద్ధం అవుతున్నాయి. ప్లే ఆఫ్స్ లక్ష్యంగా వ్యూహాలకు పదను పెడుతున్నాయి. మరోవైపు విదేశీ క్రికెటర్లను రప్పించేందుకు ఆయా బోర్డులపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) ఒత్తిడి పెంచుతోంది. అయినా సరే.. కొందరు ఆటగాళ్లు ఐపీఎల్‌కు దూరం అయ్యే అవకాశముంది. కీలకమైన విదేశీ ప్లేయర్ల కోసం ఎదురుచూస్తున్న ఫ్రాంచైజీలకు బీసీసీఐ శుభవార్త చెప్పింది. అందుబాటులో ఉన్నవాళ్లను తీసుకోండి అని బంపర్ ఆఫర్ ఇచ్చింది. అసాధారణ పరిస్థితుల్లో అసాధారణ నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. ఇప్పుడు బీసీసీఐ అదే పని చేస్తోంది. ఐపీఎల్ వాయిదా పడడంతో స్వదేశం చేరుకున్న విదేశీ క్రికెటర్లలో కొందరు తదుపరి



మ్యాచ్‌లకు దూరం కానున్నారు. దాంతో, వాళ్లపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఫ్రాంచైజీలకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. అసలే ప్లే ఆఫ్స్ రేసు ఉత్కంఠ రేపుతున్న వేళ.. వాళ్లకు ప్రత్యామ్నాయ దారులు వెతుక్కోవాలని బీసీసీఐ సూచిస్తోంది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ మిగతా మ్యాచ్‌లకు కొందరు విదేశీ ఆటగాళ్లు దూరం కానున్నారు. వ్యక్తిగత కారణాలు, అనారోగ్యం లేదా గాయాలు వెంటాడడంతో వాళ్లు టోర్నీలో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో తాత్కాలిక క్రికెటర్లను తీసుకోవాలని బీసీసీఐ చెబుతోంది. దాంతో, ఈ నిర్ణయం పలు ఫ్రాంచైజీల పాలిట వరంగా మారనుంది అని ఐపీఎల్ సీఓఓ హేమంగ్ వెల్లడించాడు. అంతేకాదు.. ప్రస్తుతం తాత్కాలికంగా స్క్వాడ్‌లోకి వచ్చే క్రికెటర్లు 19వ సీజన్ మినీ వేలంలో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది' అని హేమంగ్ అమిన్ చెప్పాడు.



# పోలాండ్ ఈవెంట్‌కు నీరజ్

న్యూఢిల్లీ: భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పోలాండ్ టోర్నీలో పాల్గొనేందుకు సిద్ధమయ్యాడు. నిజానికి చోప్రా ఈ నెల 24న 'ఎన్‌సీ క్లాసిక్' టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాడు. కానీ భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల వల్ల పలు విమానాశ్రయాల మూసివేతతో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలనుకున్న ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్ నిరవధికంగా వాయిదా పడింది. ఇపుడు ఇదే సమయంలో పోలాండ్‌లో జరిగే ఈవెంట్‌లో నీరజ్ బరిలోకి దిగుతాడు. ఈ నెల 23న అక్కడ 'ఒర్లిన్ జానుస్జ్ కుసొసిన్సికి మెమోరియల్ ఈవెంట్' జరుగనుంది. ఈ ఈవెంట్‌లో పలువురు అంతర్జాతీయ మేటి జావెలిన్ త్రోయర్లు పాల్గొంటారు. రెండుసార్లు ప్రపంచ చాంపియన్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా), జులియన్ వెబెర్ (జర్మనీ), పోలాండ్ జాతీయ రికార్డు నెలకొల్పిన మార్సిన్ క్రుకొవ్‌స్కీ తదితరులు పాల్గొంటారు. ఈ సీజన్‌లో దక్షిణాఫ్రికా ఈవెంట్‌తో ఈ సీజన్‌కు శ్రీకారం చుట్టిన చోప్రా ఈ నెల 16న దోహా డైమండ్ లీగ్‌లో పాల్గొనాల్సి ఉంది.

# సినెర్ ముందంజ

## క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్



రోమ్: నిషేధం గడువు పూర్తయ్యాక బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో ప్రపంచ పురుషుల టెన్నిస్ నంబర్‌వన్ యానిక్ సినెర్ జోరు కొనసాగిస్తున్నాడు. రోమ్ ఓపెన్ మాస్టర్స్ సిరీస్%-%1000 టోర్నీలో సినెర్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. ప్రపంచ 18వ ర్యాంకర్ ఫ్రాన్సిస్కో సెరున్‌డోలో (అర్జెంటీనా)తో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో సినెర్ 7%-6 (7/2), 6-%3తో విజయం సాధించాడు. 2 గంటల 17 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సినెర్ రెండు ఏస్‌లు సంధించాడు. తన సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేశాడు. ఏడుసార్లు నెట్ వద్దకు దూసుకొచ్చిన సినెర్ నాలుగుసార్లు పాయింట్లు గెలిచాడు. సెరున్‌డోలో 14 సార్లు నెట్ వద్దకు వచ్చి ఎనిమిది సార్లు పాయింట్లు సొంతం చేసుకున్నాడు. 17 విన్నర్స్ కొట్టిన సినెర్ 30 అనవసర తప్పిదాలు చేశాడు. మరోవైపు సెరున్‌డోలో 29 విన్నర్స్ కొట్టి ఏకంగా 53 అనవసర తప్పిదాలు చేశాడు. 91 సర్వీస్ పాయింట్లలో సినెర్ 51 పాయింట్లు... 86 సర్వీస్ పాయింట్లలో సెరున్‌డోలో 47 పాయింట్లు సాధించారు. క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఏడో ర్యాంకర్ కాస్పర్ రూడ్ (నార్వే)తో సినెర్ తలపడతాడు. ముఖాముఖి రికార్డులో సినెర్ 3%-%0తో రూడ్‌పై ఆధిక్యంలో ఉన్నాడు. మరోవైపు ప్రపంచ మూడో ర్యాంకర్ కార్లోస్ అల్‌కరాజ్ (స్పెయిన్) సెమీఫైనల్లోకి ప్రవేశించాడు.

# విరాట్ కోసమే టెస్ట్ క్రికెట్‌ను చూశా..!

## రిటైర్మెంట్‌పై బాలీవుడ్ బ్యూటీ ప్రీతి జింటా స్పందన ఇదే..!




భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్, అనిల్ కపూర్, రణ్‌వీర్ సింగ్ పలువురు బాలీవుడ్ నటులు రిటైర్మెంట్‌పై స్పందించారు. తాజాగా బాలీవుడ్ సీనియర్ బ్యూటీ, ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా సైతం విరాట్ రిటైర్మెంట్‌పై తన అభిప్రాయం వెల్లడించింది. తాను విరాట్ కోసమే టెస్ట్ క్రికెట్ చూశానని ప్రీతి తెలిపింది. ఆటపై విరాట్‌కు ఉన్న మక్కువను ప్రశంసించింది. టెస్ట్ క్రికెట్ ఇక ఎప్పటికీ ఒకేలా ఉండదంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. సోషల్ మీడియా 'ఎక్స్'లో ఓ యూజర్ మేడమ్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారని విన్నప్పుడు మీ స్పందన ఏంటీ? అని ప్రశ్నించారు. దానికి ప్రీతి జింటా స్పందిస్తూ.. 'నేను విరాట్ కోసమే టెస్ట్ క్రికెట్‌ను చూశాను. అతను ఆటను అభిరుచితో నింపాడు. టెస్ట్ క్రికెట్ మళ్లీ ఎప్పటికీ ఒకేలా ఉండదని నేను అనుకోను. భవిష్యత్తు కోసం అతనికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మన ప్రస్తుత భారత ఆటగాళ్లు విరాట్, రోహిత్, అశ్విన్ వంటి ఆటగాళ్లను భర్తీ చేయాల్సి ఉంటుంది' అని పేర్కొంది. చాలామంది అభిమానులు ప్రీతి జింటా వ్యాఖ్యలతో ఏకీభవించారు. పలువురు యూజర్లు స్పందిస్తూ 'ఖచ్చితంగా నిజం. విరాట్ కాలంలో టెస్ట్ క్రికెట్ చూడడం అనేది ఒక భిన్నమైన అనుభవం. అభిరుచి, గర్వంతో నిండి ఉంది' అని ఒకరు పేర్కొనగా.. టెస్ట్ క్రికెట్ మళ్లీ ఎప్పటికీ ఒకేలా ఉండదు అంటూ మరొకరు స్పందించారు.

# గడుల ఆట... కొత్త బాట!

## దోహాలో సరికొత్తగా ప్రపంచ బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్

### డిసెంబర్ 26 నుంచి మెగా టోర్నీ



ప్రపంచ బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు మారబోతున్నాయి. దీంతో గడుల్లో వేసే ఎత్తులు, పైఎత్తులు కొత్త ఫార్మాట్‌లో జరగనున్నాయి. అయితే ఈ తరహా ఫార్మాట్ ఇప్పుడైతే ఖతర్‌లో జరిగే టోర్నీలో నిర్వహిస్తారు. ఆ తర్వాత కొనసాగుతుందో లేదో టోర్నీ జరిగిన విధానం, ఆసక్తిగొలిపిన వైనాన్ని బట్టి అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) తుది నిర్ణయం తీసుకుంటుంది. మొత్తానికి ఇన్నాళ్లు జరిగిన ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలది ఒక లెక్కయితే... దోహాలో జరగబోయేది మాత్రం కొత్త లెక్క! ప్రపంచ ర్యాపిడ్ చాంపియన్‌షిప్ మాత్రం మారలేదు. తెలుగుతేజం, ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి డిఫెండింగ్ చాంపియన్ హోదాతో బరిలోకి దిగనుంది. 'ఫిడే' ప్రపంచ ర్యాపిడ్%-%బ్లిట్జ్ టోర్నీకి దోహా (ఖతర్) ఆతిథ్య వేదిక కాగా... డిసెంబర్ 26 నుంచి 31 వరకు ఆరు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయి. టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ: 10 లక్షల యూరోలు (భారత కరెన్సీలో రూ. 9.58 కోట్లు). ఓపెన్ కేటగిరీ విజేతలకు ర్యాపిడ్, బ్లిట్జ్ (3.5 లక్షల యూరోల చొప్పున) 7 లక్షల యూరోలు (రూ. 6.7 కోట్లు), మహిళల విభాగం విజేతలకు 3 లక్షల యూరోలు (రూ.2.87 కోట్లు). ర్యాపిడ్, బ్లిట్జ్‌లకు లక్షన్నర యూరోల చొప్పున కేటాయించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.